క్లుప్తంగా

దుస్తులు ఉతక్కుండా నిరసన



ఎల్లారెడ్డి రూరల్: మండల కేంద్రమైన ఎల్లారెడ్డిలో రజక సంఘం భవన నిర్మాణానికి స్థలం కేటాయించాలని ఆ సంఘం నాయకులు డిమాండ్ చేశారు. శనివారం పట్టణంలోని ముత్యాల పోచమ్మ ఆలయంలో రజక సంఘం సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ రజక సంఘం భవన నిర్మాణానికి స్థలాన్ని కేటాయించడంలో జరుగుతున్న జాప్యానికి నిరసనగా ఎల్లారెడ్డిలో మూడు రోజులు బట్టలను ఉతకడాన్ని నిలిపి వేస్తున్నట్లు వారు తెలిపారు. కార్యక్రమంలో రజక సంఘం నాయకులు పర్వయ్య, సాయిప్రసాద్, బాలయ్య, కృష్ణ తదితరులున్నారు.

మున్నూరు కాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి



ఎల్లారెడ్డి: మున్నూరుకాపు కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆ సంఘం నాయకులు గాదె తిరుపతి అన్నారు. శనివారం ఎల్లారెడ్డి పట్టణంలోని కిరాణ వర్తక సంఘం భవనంలో సీఎం కేసీఆర్‌కు పంపే పోస్టు కార్డులను ప్రదర్శించారు. మున్నూరు కాపుల డిమాండ్లను పరిష్కరించాలని కోరుతు సీఎం కేసీఆర్‌కు పోస్టు కార్డులను పంపుతున్నట్లు వారు తెలిపారు. జిల్లా కేంద్రంలో మున్నూరు కాపు విద్యార్థుల కోసం హాస్టల్ నిర్మాణానికి ఎకరం స్థలాన్ని కేటాయించాలని కోరారు. కార్యక్రమంలో సంఘం నాయకులు పప్పు రమేష్, దామోదర్, నక్క గంగాధర్, భూంగారి రాము, నాగభూషణం పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



పెద్దకొడప్‌గల్: సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలని ఎస్సై కొనారెడ్డి సూచించారు. శనివారం స్థానిక గురుకుల పాఠశాల ఆవరణలో జిల్లా కళాబృందం ఆధ్వర్యంలో సైబర్ నేరాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఉచితాల పేరిట వచ్చే మెసేజీలకు ఆశపడి మోసపోవద్దని సూచించారు. కార్యక్రమంలో ఏఎస్సై రాములు, సిబ్బంది సాయిశివ, అంజి, కళాబృందం సిబ్బంది శేషరావు, రవి పాల్గొన్నారు.

వాహనాల తనిఖీ



మద్నూర్: డోంగ్లీ మండలంలోని కుర్లా సమీపంలోని రాష్ట్ర సరిహద్దులో నిజామాబాద్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సీఐ వెంకటేశ్వర్లు, సిబ్బంది ఉత్తమ్, హుస్సేన్, బుజ్జన్న, శ్రీను, ప్రసాద్ శనివారం వాహనాలను తనిఖీ నిర్వహించారు. మహారాష్ట్ర నుంచి మద్యం, మత్తు పదార్థాలు తరలించకుండా చర్యలు తీసుకుంటున్నట్లు వెల్లడించారు.

దుప్పట్ల పంపిణీ



బాన్సువాడ: ప్రభుత్వం నిర్ణయించిన మెనూ ప్రకారం విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని ఎంపీపీ నీరజ సూచించారు. స్థానిక బీసీ బాలికల హాస్టల్‌లో పుస్తకాలు, దుప్పట్లు, పెట్టెలు అందజేశారు. వార్డెన్ విజయశాంతి, కౌన్సిలర్ నర్సగొండ పాల్గొన్నారు.

పథకాల అమలులో ప్రభుత్వం విఫలం



కామారెడ్డి టౌన్: సంక్షేమ పథకాలు అమలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బహుజన లెఫ్ట్ ఫ్రంట్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దండి వెంకట్ విమర్శించారు. స్థానిక బీఎల్‌టీయూ కార్యాలయంలో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ డబుల్ బెడ్రూం ఇళ్లు, దళితబంధు, కుల వృత్తుదారులకు రూ. లక్ష సహాయం తదితర పథకాలు అమలులో తీవ్ర జాప్యం చేస్తున్నారన్నారు. నాయకులు సిద్దిరాములు, సబ్బని లత, వడ్ల సాయికృష్ణ, స్వామి, గంగమణి, నాంపల్లి పాల్గొన్నారు.

ప్రజల గుండెల్లో వైఎస్సార్

- ఘనంగా దివంగత సీఎం వైఎస్సార్ జయంతి
- నివాళులర్పించిన పలువురు నేతలు

దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి జయంతి సందర్భంగా శనివారం జిల్లాలో పలు చోట్ల కాంగ్రెస్ నాయకులు ఆయన విగ్రహాలు, చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. రైతులు, పేదలు, ఇతర వర్గాలకు వైఎస్సార్ అమలు చేసిన సంక్షేమ పథకాలను ఈ సందర్భంగా నాయకులు గుర్తు చేశారు.



బాన్సువాడలో వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న కాంగ్రెస్ నాయకులు

భిక్కనూరు: వైఎస్ రాజశేఖర్‌రెడ్డి హయంలో రైతు రాజుగా బతికాడని డీసీసీబీ మాజీ చైర్మన్ ఎడ్ల రాజిరెడ్డి అన్నారు. శనివారం భిక్కనూరులో నిర్వహించిన వైఎస్సార్ జయంతి వేడుకల్లో ఆయన మాట్లాడుతూ రైతు సంతోషంగా ఉంటేనే వ్యవస్థలోని అన్ని వర్గాల ప్రజలు ఆనందంగా ఉంటారని వైఎస్సార్ గుర్తించారని పేర్కొన్నారు. రైతు సంక్షేమమే ధ్యేయంగా పనిచేసి రైతుల పాలిట ఆయన దేవుడయ్యారని వెల్లడించారు.

వైఎస్సార్ హయంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందాయని గుర్తుచేశారు. అంతకుముందు కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. వైఎస్సార్ ఆశయ సాధనకు పాటుపడుతామని ప్రతిజ్ఞ చేశారు. కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు మద్ది చంద్రకాంత్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బల్యాల సుదర్శన్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు భీంరెడ్డి, కిసాన్ విభాగం జిల్లా ఉపాధ్యాక్షుడు కుంట లింగారెడ్డి, నాయకులు లింబాద్రి, సిద్దగౌడ్, సిద్దరాములు పాల్గొన్నారు.

నస్రుల్లాబాద్: మండల కేంద్రంలో వైఎస్సార్ జయంతి వేడుకలను వైఎస్సార్‌టీపీ నాయకులు టేకుర్ల సాయిలు స్థానిక అంగన్‌వాడీ కేంద్రంలో ఘనంగా నిర్వహించారు. అనంతరం ఆయన చిన్నారులకు పలకలు పంపిణీ చేశారు. అంగన్‌వాడీ టీచర్ గంగామణి తదితరులు పాల్గొన్నారు.

బాన్సువాడ : దివంగత ముఖ్యమంత్రి వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ప్రజల గుండెల్లో నిలిచిన మహోన్నతమైన నాయకుడని కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కాసుల బాల్‌రాజ్ అన్నారు. వైఎస్సార్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలు వైఎస్సార్ సేవలు మరిచిపోలేరని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు ఖలేక్, మంత్రి గణేష్, మాసాని శేఖర్‌రెడ్డి, నార్ల రాఘవేందర్, దాసరి శ్రీనివాస్, వెంకన్న, మన్నన్, సలీం, రఫాత్, మతీన్, రమేష్ పాల్గొన్నారు.



కామారెడ్డిలో వైఎస్సార్‌టీపీ నాయకులు..



కామారెడ్డిలో మాజీ మంత్రి షబ్బీర్ అలీ ఆధ్వర్యంలో..

నిజాంసాగర్: కొమలంచలో వైఎస్సార్ జయంతి కార్యక్రమాన్ని పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. వైఎస్సార్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పిట్లం మండల నాయకుడు అడ్వకేట్ రాంరెడ్డి, బాల్‌సాయిలు, నారాయణ, కాలిక్ పాల్గొన్నారు.

కామారెడ్డి టౌన్: కామారెడ్డి పట్టణంలో వైఎస్సార్‌టీపీ నాయకులు వైఎస్సార్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. నాయకులు డాక్టర్ వెంకట్, సుధాకర్, తాహెర్ పాల్గొన్నారు.

కామారెడ్డి టౌన్: దివంగత సీఎం వైఎస్సార్ హాయంలోనే ఉమ్మడి రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాయని మాజీ మంత్రి షబ్బీర్ అలీ అన్నారు. స్థానిక వైఎస్సార్ విగ్రహం వద్ద నివాళులర్పించిన అనంతరం ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ తన చివరి శ్వాస వరకు అభివృద్ధి, సంక్షేమాన్ని ముందుండి నడిపించారని పేర్కొన్నారు. డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు, నాయకులు కాసుల బాలరాజ్, ఇంద్రకరణ్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, మోహన్ రెడ్డి, భీమ్ రెడ్డి, పాక జ్ఞానేశ్వరి, గూడెం శ్రీనివాస్, గోనె శ్రీనివాస్, పుట్నాల శ్రీనివాస్, పండ్ల రాజు పాల్గొన్నారు.



భిక్కనూరులో..



నస్రుల్లాబాద్‌లో చిన్నారులకు పలకల పంపిణీ



కొమలంచలో..

పల్లె దవాఖానా నిర్మాణానికి భూమి పూజ



దవాఖానా నిర్మాణ పనులు ప్రారంభిస్తున్న ఎంపీపీ



దర్జీ సంఘ భవనానికి భూమి పూజ చేస్తున్న మున్సిపల్ చైర్మన్ సత్యనారాయణ

బిచ్కుంద: మండలంలోని ఖద్గాంలో శనివారం ఎంపీపీ అశోక్ పటేల్ పల్లె దవాఖానా నిర్మాణానికి భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ గ్రామీణ ప్రాంత ప్రజలు వైద్యం కోసం దూర ప్రయాణం చేసి మండల కేంద్రం పీహెచ్‌సీకి రావాల్సి వస్తుంది స్థానికంగా వైద్యం అందించాలనే ఉద్దేశంతో సీఎం కేసీఆర్ గ్రామాలలో పల్లె దవాఖానాలు ప్రారంభించి వైద్యం అందిస్తుందన్నారు. దవాఖానాలో ఎంబీబీఎస్ వైద్యలను నియమించారని పేర్కొన్నారు. పనులు వేగవంతం చేయాలని కాంట్రాక్టర్‌కు సూచించారు. అధికారులు ప్రతి రోజు పనులు పరిశీలించి త్వరలో భవనం నిర్మాణం పూర్తి చేయాలని అన్నారు.

దర్జీ సంఘం భవనానికి..

ఎల్లారెడ్డి: మండల కేంద్రమైన ఎల్లారెడ్డిలో దర్జీ భవన నిర్మాణ పనులకు మున్సిపల్ చైర్మన్ కుడుముల సత్యనారాయణ భూమి పూజ చేశారు. రూ. 10 లక్షలతో భవనాన్ని నిర్మిస్తున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో దర్జీ సంఘం నాయకులు సంతోష్, సాయిలు, నర్సింలు పాల్గొన్నారు.

అధికారంలోకి వస్తే కార్మికులను ఉద్యోగులుగా గుర్తిస్తాం



షబ్బీర్ అలీకి వినతి పత్రం ఇస్తున్న కార్మికులు



బిచ్కుందలో భిక్షాటన చేస్తున్న కార్మికులు

భిక్కనూరు: కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వస్తే పంచాయతీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించేందుకు చర్యలు తీసుకుంటామని మాజీ మంత్రి షబ్బీర్ అలీ హామీ ఇచ్చారు. శనివారం భిక్కనూరులో సమ్మె చేస్తున్న కార్మికులకు సంఘీభావం ప్రకటించారు. న్యాయం చేయాలని కార్మికులు ఆయనకు వినతిపత్రం అందజేశారు. పంచాయతీ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు బండి శ్యామ్, కారోబార్‌ల సంఘం అధ్యక్షుడు పిల్లి సుదర్శన్, కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ఇంద్రకరన్‌రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రకాంత్‌రెడ్డి పాల్గొన్నారు.

బిచ్కుంద: సమ్మెలో పాల్గొన్న పంచాయతీ పారిశుధ్య కార్మికులు బిచ్కుందలో దుణాల వద్దకు వెళ్లి భిక్షాటన చేసి నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్మికులు సుశీల, సాయిలు పాల్గొన్నారు.

మాచారెడ్డి: కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని అఖిల భారత రైతు కూలి సంఘం జిల్లా అధ్యక్షుడు సూర నర్సయ్య డిమాండ్ చేశారు. ఈ మేరకు ఆయన కార్మికుల సమ్మెకు మద్దతు తెలిపారు.

నూతన కార్యవర్గం ..

బీసీ సంక్షేమ మహిళా సంఘం కార్యవర్గం ఎన్నిక



భిక్కనూరు: మండల బీసీ సంక్షేమ సంఘం పట్టణ మహిళ విభాగం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులుగా మాడ నాగరాణి, బండి భవిత, ఉపాధ్యాక్షురాలుగా మార్గాల లలిత, ఊరే గీత, బండి పద్మ, తుమ్మ సంగీత ఎన్నికయ్యారు. సహాయ కార్యదర్శురాలుగా జీపీ పుష్ప, శేర్ల యమునా, మ్యాదరి లక్ష్మి, వినీత, సభ్యులుగా బాలమ్మలను నియమించారు. నియామక పత్రాలను ఆ సంఘం అధ్యక్షుడు సాప శివరాములు, ఉపాధ్యక్షుడు నాగోజి నారాయణరావు మండల అధ్యక్షుడు పనస నర్సింలు అందజేశారు.

సోషల్ మీడియా కో కోఆర్డినేటర్ నియామకం..

కామారెడ్డి రూరల్: కాంగ్రెస్ నియోజకవర్గ సోషల్ మీడియా కో కోఆర్డినేటర్‌గా ఇస్రోజివాడి గ్రామానికి చెందిన నవీన్ కుమార్‌ను నియమించారు. ఆయనకు మాజీ మంత్రి షబ్బీర్ అలీ నియామక పత్రాన్ని అందజేశారు.

వీరశైవ జంగమ సంఘం..

నిజాంసాగర్/ఎల్లారెడ్డి: వీరశైవ జంగమ సంఘం ఎల్లారెడ్డి మండల అధ్యక్షుడిగా మల్లికార్జున్, డివిజన్ అధ్యక్షుడి శంబులింగంను ఎన్నుకున్నారు. లింగంపేట, నాగిరెడ్డిపేట కార్యవర్గాన్ని ఎన్నుకున్నట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు ప్రభాకర్ తెలిపారు.

మొక్కల పంపిణీ

సదాశివనగర్: సజ్యానాయక్ తండాలో శనివారం ఇంటింటికీ ఐదు మొక్కలను సర్పంచ్ నీల సురేందర్ పంపిణీ చేసి వాటిని నాటాలని కోరారు.

ఎల్లారెడ్డిరూరల్: మండలంలోని మల్లయ్యపల్లిలో సర్పంచ్ ఎల్లయ్య, పంచాయతీ కార్యదర్శి రాజు సిబ్బందితో కలిసి మొక్కలు పంపిణీ చేసి ఇంటి ఆవరణలో నాటాలని సూచించారు.

బాన్సువాడ రూరల్: మండలంలోని బోర్లం క్యాంపులో ఉపాధిహామీ క్షేత్ర సహాయకులు ఆంజనేయులు మొక్కలు పంపిణీ చేశారు. హరితహారం కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.

వర్షాభావం.. పంట మార్పిడి ముఖ్యం



రామారెడ్డిలో దుక్కి దున్నుతున్న రైతు



రాకేష్, ఏఈవో, రామారెడ్డి

రామారెడ్డి: వర్షాభావ పరిస్థితుల కారణంగా పంట మార్పిడి చేయాలని రామారెడ్డి విస్తీర్ణాధికారి రాకేష్ రైతులకు సూచించారు. ఒకే రకమైన పంట సాగు వల్ల పోషకాలు తగ్గి మొక్కల ఎదుగుదల ఉండదన్నారు. ఇంకా ఆయన ఏమన్నారంటే.. పంట మార్పిడి చేయకుండా సాగు చేయడం వల్ల నేల నిస్సారమవుతుంది. వరి, వేరుశనగ, జొన్న, మొక్కజొన్న వంటి పైర్లు నేలపై పొరల నుంచి పోషకాలను తీసుకుంటాయి. నేల భౌతిక లక్షణాలు స్వభావం దెబ్బతినకుండా ఉండడానికి చీడపీడలను నివారించేందుకు పంటమార్పిడి విధానాన్ని అనుసరించాలి. అవసరాన్ని బట్టి పశుగ్రాసం కోసం గడ్డిజాతి, పైర్లు భూసారాన్ని పెంచడానికి పచ్చిరొట్టె పైర్లు వేయాలి. వరి త్వరాత మినుము, పెసర, శనగ వేయడం వల్ల సుడిదోమ, టుగ్రో వైరస్ నివారించవచ్చు. చెరకు తర్వాత వరి సాగు చేయడం వల్ల వేరు పురుగు దోమపోటు రాదు. పత్తి వేసిన పొలంలో మొక్కజొన్న, జొన్న, నువ్వులు, మినుము వేస్తే లద్దె పురుగు పచ్చపురుగుల బెడద ఉండదు. కంది మిరప పంటల్లో ఎండుతెగులు నివారణకు జొన్న, మొక్కజొన్న సాగు చేస్తే ప్రయోజనం ఉంటుంది. ఆహార వాణిజ్య పంటలను పశుగ్రాస పైర్లతో ఒకసారి, పప్పు జాతి పైర్లతో మరోసారి మార్పిడి చేయడం లాభదాయకంగా ఉంటుందని తెలిపారు.

పేద విద్యార్థుల సంక్షేమానికి కృషి



మాట్లాడుతున్న ఏనుగు సంతోష్ రెడ్డి

కామారెడ్డి క్రైం: రెడ్డి కులానికి చెందిన పేద విద్యార్థుల సంక్షేమానికి కృషి చేస్తామని రాష్ట్ర రెడ్డి ఐక్యవేదిక అధ్యక్షుడు ఏనుగు సంతోష్ రెడ్డి పేర్కొన్నారు. రాజా బహదూర్ వెంకటరామారెడ్డి విద్యా పరిషత్ ట్రస్ట్ భవన నిర్మాణంలో రెడ్డి కులస్తులు భాగస్వాములు కావాలని కోరారు. శనివారం నిర్వహించిన ట్రస్టు సభ్యుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కామారెడ్డి ట్రస్ట్ భవనం అన్ని జిల్లాలకు ఆదర్శంగా ఉండేలా నిర్మాణం చేపడతామని తెలిపారు. జిల్లా అధ్యక్షుడు నాగర్తి చంద్రారెడ్డి మాట్లాడుతూ పేద రెడ్డి విద్యార్థులు చదువుకునేందుకు వసతి గృహం ఉపయోగంగా ఉంటుందన్నారు. అనంతరం జిల్లా కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ట్రస్టు ప్రతినిధులు మినుకూరి రాంరెడ్డి, అంజిరెడ్డి, జూకంటి మోహన్ రెడ్డి, రమేష్ రెడ్డి, కొలిమి రాజ్ కుమార్ రెడ్డి, భీమ్ రెడ్డి, కొప్పుల గంగారెడ్డి, విక్రం రెడ్డి, ముత్యాల నరసింహారెడ్డి, రామచంద్ర రెడ్డి పాల్గొన్నారు.

పోడు భూములకు పట్టాల పంపిణీ



లబ్ధిదారులతో ఎమ్మెల్యే జాజాల సురేందర్

గాంధారి: అర్హులైన లబ్ధిదారులకు పోడు భూముల పట్టాలు, కల్యాణ లక్ష్మి చెక్కులను ఎమ్మెల్యే జాజాల సురేందర్ శనివారం గాంధారిలో జెడ్పీటీసీ శంకర్ నాయక్, ఎంపీపీ రాధాబలరామ్ నాయక్‌తో కలిసి పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ వర్షాకాల సీజన్‌లో అటవీ శాఖ అధికారులకు, పోడు భూముల రైతుల మధ్య గొడువలు జరిగేవన్నారు. సీఎం కేసీఆర్ పేద గిరిజన రైతులకు ఇబ్బందులను దృష్టిలో ఉంచుకొని పట్టాలు పంపిణీకి నిర్ణయం తీసుకున్నట్లు వెల్లడించారు. కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో శ్రీను నాయక్, తహసీల్దార్ గోవర్ధన్, ఎంపీడీవో సతీష్ కుమార్, గాంధారి సింగిల్ విండో చైర్మన్ సాయికుమార్, ఏఎంసీ చైర్మన్ సత్యంరావు, ఏఎంసీ మాజీ చైర్మన్ సత్యం, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు శివాజీరావు, సర్పంచ్ సంజీవు పాల్గొన్నారు.

రాజంపేట: అన్ని వర్గాల సంక్షమమే బీఆర్ఎస్ లక్ష్యం అని ఎమ్మెల్యే జాజాల సురేందర్ అన్నారు. శనివారం కొండాపూర్‌లో ఆయన పలువురి లబ్ధిదారులకు పోడు భూములకు పట్టాలు, కల్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. కాంగ్రెస్ పాలనలో రాష్ట్రానికి వారు చేసిందేమి లేదన్నారు. కార్యక్రమంలో ఎంపీపీ లింగాల స్వరూప, జెడ్పీటీసీ కొండ హన్మండ్లు, సర్పంచ్ స్వాతి, మాజీ ఎంపీపీ నీరడి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

ఆధ్యాత్మికం

నేటి నుంచి చాముండేశ్వరి అమ్మవారి ఉత్సవాలు



దోమకొండ: భక్తుల కొంగు బంగారంగా నిలుస్తున్న దోమకొండలోని చాముండేశ్వరి ఆలయం వెలసి ఆదివారం నాటికి 51 ఏళ్లు పూర్తవుతున్న సందర్భంగా ఉత్సవాలు నిర్వహించేందుకు ఏర్పాట్లు చేశారు. సికింద్రాబాద్‌లోని మహంకాళి ఆలయం తర్వాత అత్యంత ప్రసిద్ధి చెందిన అమ్మవారి ఆలయంగా పేరుగాంచింది. రాజస్థాన్‌లోని జైపూర్ నుంచి అమ్మవారి విగ్రహన్ని తెప్పించి 1972 అక్టోబర్ 14వ తేదీన ప్రతిష్టించారు. ఉత్సవాలకు హైదరాబాద్, నిజామాబాద్, సిద్దిపేట, సిరిసిల్ల జిల్లాలతో పాటు మహారాష్ట్ర నుంచి భక్తులు పెద్ద సంఖ్యలో హాజరవుతారు.

సలాబత్‌పూర్ ఆలయానికి పోటెత్తిన భక్తులు

మద్నూర్: మండలంలోని సలాబత్‌పూర్ హనుమాన్ ఆలయంలో శనివారం భక్తులతో కిటకిటలాడింది. చుట్టు పక్కల గ్రామాల భక్తులు భారీగా తరలి వచ్చి ఆలయంలోని అంజనేయ విగ్రహానికి అభిషేక కార్యక్రమాలు, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు విజయ్, అరవింద్, శైలేంద్ర మహారాజ్‌లు ఆలయంలో పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదాలను అందించారు.

వర్షం కోసం పూజలు



కామారెడ్డి రూరల్: వర్షం కోసం మండలంలోని తిమ్మక్‌పల్లి(కె) గ్రామంలో ఇన్‌చార్జి ఎంపీపీ ఉరుదొండ నరేష్ ఆధ్వర్యంలో ఆంజనేయస్వామి, శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్కబత్తిని జ్ఞానేశ్వర్, ఉపసర్పంచ్ ప్రశాంత్, రాజమౌళి పంతులు పాల్గొన్నారు

వర్షం కోసం జలాభిషేకం

పెద్దకొడప్‌గల్: వర్షం కోసం బేగంపూర్ హనుమాన్ ఆలయంలో సర్పంచ్ శివరాం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించి జలాభిషేకం నిర్వహించారు. హనుమంతుడి విగ్రాహం పూర్తిగా నీటిలో మునిగేలా నీరు పోశారు. అనంతరం గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు.

బీఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిక

బాన్సువాడ: కాంగ్రెస్‌కు ఆదరణ పెరుగుతోందని ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి కాసుల బాల్‌రాజ్ అన్నారు. శనివారం బీఆర్ఎస్ నుంచి పలువురు కాంగ్రెస్ చేరారు. రానున్న ఎన్నికల్లో రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి రావడం ఖాయం అన్నారు.

కామారెడ్డి టౌన్: కాంగ్రెస్‌ను వీడిన నేతలు తిరిగి పార్టీలో చేరాలని మాజీ మంత్రి షబ్బీర్ అలీ అన్నారు. శనివారం కామారెడ్డి మాజీ ఎంపీపీ చిదుర విజయభూపాల్‌రెడ్డి కాంగ్రెస్‌లో చేరారు. కార్యక్రమంలో నాయకులు బద్దం ఇంద్రకరణ్ రెడ్డి, మద్ది చంద్రకాంత్ రెడ్డి, భీమ్ రెడ్డి, సుదర్శన్ ,వైద్య కిషన్ రావు పాల్గొన్నారు.

నిజాంసాగర్: కాంగ్రెస్‌కు అధికారం ఇస్తే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని పీసీసీ ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్ అన్నారు. శనివారం మండలంలోని నర్వ, కొమలంచ, మాగి గ్రామాల్లో గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో నాయకులు అడ్వకేట్ రాంరెడ్డి, బాల్‌సాయిలు, భూమాగౌడ్, కాలిక్, నారాయణ, సంగమేశ్వర్, సుబాష్‌జాదవ్ పాల్గొన్నారు.

సంక్షిప్తం

30న టీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ ఎన్నికలు

కామారెడ్డి క్రైం: టీయూడబ్ల్యూజే జిల్లా కార్యవర్గ ఎన్నికలు 30న నిర్వహించనున్నట్లు జిల్లా అధ్యక్షుడు ఎస్ఏ లతీఫ్ తెలిపారు. శనివారం నిర్వహించిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఈ మేరకు నిర్ణయించారు. కార్యక్రమంలో రాష్ట్ర కోశాధికారి మహిపాల్ రెడ్డి, రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రజనీకాంత్, రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు ఇంద్రసేన రెడ్డి, కార్యదర్శి గోపీ, ఉపాధ్యక్షులు శ్రీనివాస, నిర్వాహక కార్యదర్శి చక్రధర్, ఉపాధ్యక్షులు ముదాం వెంకన్న, సభ్యులు వాజీద్, గంగాధర్ వాగ్మరే, ఇంజమూరి వెంకటేష్, సూర్యచంద్ర, శంకర్ పటేల్ పాల్గొన్నారు.

రక్తదాన శిబిరం

లింగంపేట: ముస్తాపూర్ గ్రామంలో రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం నిర్వహించారు. రెడ్‌క్రాస్ సొసైటీ మండల అధ్యక్షుడు బొల్లు శ్రీకాంత్, సర్పంచ్ మమత, ఉప సర్పంచ్ లక్ష్మణ్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు

బాన్సువాడ రూరల్: సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా నివారణ చర్యలు తీసుకోవాలని ఇబ్రాహింపేట్ సర్పంచ్ నారాయణరెడ్డి సిబ్బందికి సూచించారు. శనివారం ఆయన గ్రామంలో చేపడుతున్న పారిశుధ్య పనులు పరిశీలించారు.

కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలి

కామారెడ్డి టౌన్: కాంగ్రెస్ విజయానికి కృషి చేయాలని కొత్తగా ఎన్నికైన మండల అధ్యక్షులకు మాజీ మంత్రి షబ్బీర్ అలీ సూచించారు. కార్యక్రమంలో డీసీసీ అధ్యక్షుడు కైలాస్ శ్రీనివాస్ రావు, నాయకులు సొదగర్ గంగారాం, సుభాష్ రెడ్డి, కాసుల బాలరాజ్, ఇంద్రకరణ్ రెడ్డి, చంద్రకాంత్ రెడ్డి, నారెడ్డి మోహన్ రెడ్డి, భీమ్ రెడ్డి, పాక జ్ఞానేశ్వరి పాల్గొన్నారు.

ఆలయ అభివృద్ధికి నిధులు

కామారెడ్డి అర్బన్: ఆర్‌బీ నగర్ శ్రీ ఇష్టకార్యసిద్ధి హన్‌మాన్ ఆలయ అభివృద్ధికి ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ రూ.4 లక్షలు మంజూరు చేశారు. నిధుల మంజూరు పత్రాన్ని ఆలయ కమిటీ ప్రతినిధులు బాల్‌కిషన్, నిత్యానందం, డాక్టర్ చారి, రాజేశ్వర్‌లకు అందజేశారు.

రెడ్డి సంఘానికి..

దోమకొండ: మండలంలోని ముత్యంపేట గ్రామ రెడ్డి సంఘానికి ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ రూ.4 లక్షలు మంజూరు చేశారు. నిధుల మంజూరు పత్రాన్ని ఆ సంఘం అధ్యక్షుడు తాటిపల్లి తిరుపతిరెడ్డికి అందజేశారు

పశువులకు టీకా

లింగంపేట: మండలంలోని భవానిపేటలో పశువులకు గొంతువాపు, జబ్బవాపు నివారణ టీకా వేసినట్లు మండల పశువైద్యాధికారి రవికుమార్ తెలిపారు. కార్యక్రమంలో సురేందర్, కుమార్, ఎజాజొద్దిన్, రవి, రమేశ్, శివలాల్, వెంకట్, మహేందర్ పాల్గొన్నారు.

75వ రోజుకు చేరిన దీక్షలు

భిక్కనూరు: మండలంలోని కాచాపూర్ గ్రామంలో ఎంఎస్ఎన్ ఫ్యాక్టరీ నుంచి విడుదలయ్యే వ్యర్థ పదార్థాలు బయటకు రాకుండా నివారించాలని డిమాండ్ చేస్తూ చేపట్టిన నిరసన దీక్షలు శనివారం నాటికి 75వ రోజుకు చేరుకున్నాయి.

నేడు ఇంటింటికీ టీడీపీ

సదాశివనగర్: మండల కేంద్రంలో ఆదివారం టీడీపీ నియోజకవర్గ ఇన్‌చార్జి మోడెగాం మహేశ్ ఆధ్వర్యంలో ఇంటింటికీ టీడీపీ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆ పార్టీ మండల అధ్యక్షుడు జూకంటి రవీందర్‌రెడ్డి తెలిపారు. కార్యక్రమానికి నాయకులు, కార్యకర్తలు హాజరు కావాలని ఆయన కోరారు.